TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 62 | 24 గురువారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

ఐపీఎల్ 2027 వేలానికి వేదిక ఖరారు.. ఈసారి ఇండియాలోనే!

-డిసెంబర్‌లో ఐపీఎల్ 2027 ఆటగాళ్ల వేలం

-వేదికగా గోవాను ఖరారు చేసిన బీసీసీఐ

-మూడేళ్ల తర్వాత తిరిగి భారత్‌లో వేలం నిర్వహణ

-భారీ వర్షాల కారణంగా మహిళల క్రికెట్ మ్యాచ్ వేదిక మార్పు

సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!:

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్



కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి "అత్యంత ప్రమాదకరం" అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ...మిగతా 2 లో...



- తెలంగాణకు కర్ణాటక సీఎం గుడ్ న్యూస్... జూరాలకు నీటి విడుదలకు ఓకే
- జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక అంగీకారం
- విడతల వారీగా 3 టీఎంసీలు ఇచ్చేందుకు సీఎం డీకే శివకుమార్ సుముఖత
- బెంగళూరులో కర్ణాటక సీఎంతో తెలంగాణ మంత్రుల బృందం భేటీ
- జూరాల కింద రైతుల ఇబ్బందులను వివరించిన మంత్రులు జూపల్లి, శ్రీహరి

"తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. విడతల వారీగా 3 టీఎంసీల నీటిని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ నిర్ణయంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు భారీ ఊరట లభించినట్లయింది.ఈ మేరకు బుధవారం తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని ప్రజాప్రతినిధుల బృందం బెంగళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైంది. జూరాల ప్రాజెక్టు కింద నీటి అవసరాలను, వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వారు ఆయనకు వివరించారు.తెలంగాణ మంత్రుల విజ్ఞప్తిని పరిశీలించిన డీకే శివకుమార్, అధికారులతో చర్చించిన అనంతరం జూరాలకు నీటిని విడుదల చేసేందుకు అంగీకరించారు. దీంతో జూరాల ఆయకట్టు కింద ఎండిపోతున్న పంటలకు జీవం పోసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కర్ణాటక సానుకూలంగా స్పందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు."




'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం': ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

- 'సర్' వివాదం నేపథ్యంలో ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- 'ఓటు చోరీ' రాజ్యాంగంపై దాడి అని వ్యాఖ్య
- ఇద్దరు ఈసీల అభ్యంతరాలపై మీడియాలో కథనం నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు
- 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తమైనట్లు కథనం
- ఎలాంటి అధికారిక భిన్నాభిప్రాయం లేదని ఈసీ స్పష్టీకరణ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై వివాదం కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘం అధికారులు చేస్తున్నది తప్పని వ్యాఖ్యానిస్తూ.. 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం' అంటూ హెచ్చరించారు. 'ఓటు చోరీ' భారత ప్రజల పట్ల నేరమని, రాజ్యాంగంపై నేరుగా దాడి చేయడమేనని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఓ వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. "ఎన్నికల సంఘానికి, ఎన్నికల అధికారులకు స్పష్టంగా చెబుతున్నా.. ...మిగతా 2 లో...

అంబానీని వెనక్కి నెట్టిన అదానీ.. తగ్గిన ముఖేశ్ అంబానీ సంపద!

- మళ్లీ భారత్ కుబేరుడిగా గౌతమ్ అదానీ
- ముఖేశ్ అంబానీని వెనక్కి నెట్టి అగ్రస్థానం కైవసం
- వీ3వీ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026లో వెల్లడి
- జాబితాలో పెరిగిన మహిళా సంపన్నుల సంఖ్య
- ఏఐ, టెక్ రంగాల నుంచి కొత్త కుబేరుల వెల్లువ



భారత సంపన్నుల జాబితాలో కీలక మార్పు చోటుచేసుకుంది. ముఖేశ్ అంబానీని అధిగమించి, గౌతమ్ అదానీ మరోసారి దేశంలోనే అత్యంత సంపన్నుడిగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'వీ3వీ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026' ఈ వివరాలను వెల్లడించింది. ...మిగతా 2 లో...

తెలంగాణ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. రెండు డీఏలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

- సీఎస్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశం
- అక్టోబర్ జీతంతో మొదటి డీఏ చెల్లింపు
- ఉగాది సందర్భంగా రెండో డీఏ విడుదల
- చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలు
- పీఆర్సీపై ఇంకా నిర్ణయం ప్రకటించని ప్రభుత్వం



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు తీపి కబురు చెప్పింది. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. ఉద్యోగుల డిమాండ్లపై చర్చించిన అనంతరం రెండు డీఏలకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది.ప్రభుత్వం ఆమోదించిన రెండు డీఏల్లో మొదటిదాన్ని అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనుంది. దీంతో చాలాకాలంగా డీఏ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఊరట లభించనుంది.రెండో డీఏను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రెండు విడతల్లో ఉద్యోగులకు డీఏ ప్రయోజనం అందనుంది. అయితే డీఏలపై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. ఉద్యోగులు కోరుతున్న పీఆర్సీపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.ఉద్యోగ సంఘాలు పీఆర్సీ అమలు కోసం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం డీఏలకే పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. పీఆర్సీపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది.

బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి.. సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలని మమత డిమాండ్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మమత ప్రకటన
- 30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ
- ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు



పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. ...మిగతా 2 లో...



ఇది ఎల్ నినో కాదు..

- రైతులకు 24 గంటల విద్యుత్ హామీని నెరవేర్చాలని డిమాండ్

రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఎల్ నినో' ప్రభావం కాదని, పాలకుల అసమర్థత వల్లే తలెత్తిన 'కాంగ్-నినో' (కాంగ్రెస్ నినో) అని ఆయన ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

- కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయిందంటూ ప్రభుత్వానికి చురక
- సింగరేణి నుంచి 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆరోపణ
- జెన్‌కో వద్ద బొగ్గు నిల్వలు లేవని, థర్మల్ ప్లాంట్లు మూసేశారని విమర్శ

TGTEL/26/A5513 వార్తదీపిక

కొత్తపల్లి చెరువులో అర కొర ఏర్పాట్లతో వినాయక నిమజ్జనం

అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో అసలు అభ్యంతరాలు లేవు... సౌకర్యాలు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం . హై మాస్.విద్యుత్ దీపాలు కరవు.. జనరేటర్స్ కరువు సెల్‌ఫోన్ లైట్లే దిక్కు । చెరువంతా గుర్రపు చెట్లు, మొక్కలతో నిండినా పట్టించుకోని అధికారులు

వార్త దీపిక న్యూస్ :

వినాయక నిమజ్జనానికి కొత్తపల్లి చెరువును సిద్ధం చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం భక్తులకు అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిమజ్జన ప్రాంతంలో విద్యుత్ లైటింగ్, భద్రత, పారిశుధ్యం తదితర సౌకర్యాలు అరకొరగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో అభ్యంతరాలు తొలగినా.. ఏర్పాట్లు ఏవీ?

కొత్తపల్లి అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే పలు కారణాలతో అక్కడ నిమజ్జనంపై అభ్యంతరాలు వ్యక్తమైన సందర్భాలు ఉన్నాయని వారు పేర్కొంటున్నారు.ఈ ఏడాది గణేష్ నవరాత్రులు ప్రారంభమైన రెండు, మూడు రోజులకే ఈ విషయాన్ని మున్సిపల్ శాఖతో పాటు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత వ్యక్తి సానుకూలంగా స్పందించి నిమజ్జనానికి సహకరించేందుకు ముందుకు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.అయినా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ముందస్తుగా విద్యుత్ లైన్లు, లైటింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం విస్మయానికి గురిచేస్తోందని వారు అంటున్నారు.

విద్యుత్ దీపాలు కరవు.. సెల్‌ఫోన్ లైట్లతో నిమజ్జనమా?

నిమజ్జన ప్రాంతంలో తగినంత విద్యుత్ లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో భక్తులు సెల్‌ఫోన్ లైట్లను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు.వేలాది మంది భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే ప్రాంతంలో కనీసం సరైన లైటింగ్ కూడా లేకపోవడం భద్రతా పరంగా ఆందోళన కలిగించే అంశమని వారు పేర్కొంటున్నారు. చీకట్లో నిమజ్జనం నిర్వహించడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

చెరువు చుట్టూ లైట్లు.. ఇక్కడ మాత్రం ఎందుకు చీకట్లు?

కొత్తపల్లి చెరువు నుంచి మల్కాపూర్ మీదుగా 16వ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి ప్రాంతం వరకు కొంతమేర లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే చెరువు దాటిన తర్వాత కొన్ని ప్రాంతాల్లో అవసరమైన లైటింగ్, ఇతర సౌకర్యాలు కనిపించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెరువు వరకు ఏర్పాట్లు చేసి.. చెరువు దాటితే మా పరిధిలోకి రాదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నప్పటికీ నిమజ్జన మార్గం మొత్తం ఒకే విధంగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



చెరువు సుందరీకరణకు శిలాఫలకం..

మొక్కల తొలగింపులో మాత్రం వైఫల్యం?

కొత్తపల్లి చెరువు సుందరీకరణకు గత ఐదు, ఆరు నెలల క్రితం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించి శిలాఫలకం ఏర్పాటు చేసినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ప్రస్తుతం చెరువులో గుర్రపు చెట్లు, ఇతర నీటి మొక్కలు చెరువు విస్తీర్ణమంతా విస్తరించి కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. చెరువు సుందరీకరణలో భాగంగా నీటిలో విస్తరించిన ఈ మొక్కలను తొలగించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు ఆ దిశగా తగిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. చెరువులో మొక్కలు విపరీతంగా పెరిగి నీటి విస్తీర్ణాన్ని ఆక్రమించడంతో పాటు చెరువు నిర్వహణకు కూడా సమస్యగా మారుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రమాదం జరిగాకే చర్యలు తీసుకుంటారా?

వినాయక నిమజ్జనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు, తాగునీరు, పారిశుధ్యం, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక అవసరమని స్థానికులు చెబుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిమజ్జన ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో నిమజ్జనానికి అభ్యంతరాలు తొలగి సహకారం లభించినప్పటికీ.. అధికార యంత్రాంగం మాత్రం అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు వెనుకబడిందన్నదే ఇప్పుడు స్థానికుల్లో ప్రధాన ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తపల్లి చెరువు నిమజ్జన ప్రాంతంతో నిమజ్జన మార్గాన్ని పరిశీలించి, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!:

మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

అంబానీని వెనక్కి నెట్టిన అదానీ.. తగ్గిన ముఖేశ్ అంబానీ సంపద!

మొదటిపేజీ తరువాయి

ఈ నివేదిక ప్రకారం, గౌతమ్ అదానీ, ఆయన కుటుంబం సంపద 13 శాతం వృద్ధితో రూ. 9.23 లక్షల కోట్లకు చేరింది. అదే సమయంలో, ముఖేశ్ అంబానీ సంపద 10 శాతం తగ్గి రూ. 8.63 లక్షల కోట్లకు పరిమితమైంది. దీంతో అదానీ సుమారు రూ. 59,400 కోట్ల ఆధిక్యంతో అంబానీని వెనక్కి నెట్టారు. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ యజమాని ఎల్.ఎన్. మిట్టల్ కుటుంబం 93 శాతం వృద్ధితో, రూ. 3.39 లక్షల కోట్ల సంపదతో మూడో స్థానంలో నిలిచింది.ఈ ఏడాది జాబితాలో మహిళా సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. కొత్తగా 131 మంది మహిళలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. మహిళల విభాగంలో రూ. 2.79 లక్షల కోట్ల సంపదతో రోష్ని నాడార్ మల్హోత్రా అగ్రస్థానంలో నిలిచారు. దేశంలో డాలర్ బిలియనీర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో 391కి చేరింది. అత్యధిక సంపన్నులు ఉన్న నగరంగా ముంబై ప్రథమ స్థానంలో నిలవగా, బెంగళూరు, ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సాంకేతిక రంగం నుంచి కొత్త సంపన్నుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగానికి చెందిన 19 మంది ఈ జాబితాలో స్థానం సంపాదించగా, వారిలో 15 మంది కొత్తవారు కావడం విశేషం. క్వాంటం కంప్యూటింగ్ విభాగం నుంచి తొలిసారిగా బెంగళూరుకు చెందిన నాగేంద్ర నాగరాజు రూ. 1,700 కోట్ల సంపదతో ఈ జాబితాలో చేరారు

'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం': ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

మొదటిపేజీ తరువాయి

మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది.అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి. 'సర్' సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేశాయి.మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీ సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు.

ఇక్రా నివేదిక: భారత ఆయిల్ కంపెనీలకు రోజుకు ఎంత నష్టమో తెలుసా..?

లీటరు పెట్రోల్‌పై రూ. 8, డీజిల్‌పై రూ. 9 నష్టం

వంట గ్యాస్ సిలిండర్‌పై ఏకంగా రూ. 300 నష్టం

అంతర్జాతీయంగా మండిపోతున్న ముడి చమురు ధరలు

భారత్ క్రూడ్ బాస్కెట్ ధర బ్యారెల్‌కు 117 డాలర్లకు చేరిక

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయంగా పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను స్థిరంగా కొనసాగించడంతో ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (పీవీజం) భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) సంస్థలు కలిపి రోజుకు సుమారు రూ. 530 కోట్ల మేర నష్టపోతున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా (xజ్ఞా) తన నివేదికలో వెల్లడించింది.ఇక్రా అంచనాల ప్రకారం, ప్రస్తుతం ఈ కంపెనీలు లీటరు పెట్రోల్‌పై రూ. 8, లీటరు డీజిల్‌పై రూ. 9 చొప్పున నష్టాన్ని చవిచూస్తున్నాయి. అదేవిధంగా, ప్రతి వంట గ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ. 300 వరకు నష్టాన్ని భరిస్తున్నాయని పేర్కొంది. ఈ నష్టాలు చమురు కంపెనీల ఆర్థిక పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ముడి చమురు ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మారుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ పెరిగిన ఘర్షణలు, సౌదీ అరేబియా తన ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్‌ను నిలిపివేయడం, ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు పెరగడం వంటి పరిణామాలు అంతర్జాతీయ సరఫరాపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.దీంతో, 2025-26 ఆర్థిక సంవత్సరంలో సగటున బ్యారెల్‌కు 66 డాలర్లుగా ఉన్న భారత క్రూడ్ ఆయిల్ దిగుమతి బాస్కెట్ ధర, సెప్టెంబర్ 21 నాటికి 117.4 డాలర్లకు ఎగబాకింది. ముడి చమురు ధరలు ఇదే రీతిలో కొనసాగితే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో చమురు కంపెనీల ఆదాయాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఇక్రా హెచ్చరించింది.



రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

మొదటిపేజీ తరువాయి

వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

వందే భారత్ రైల్లో మంటలు, పొగ.. విజయవాడ వద్ద నిలిపివేత

నర్సాపూర్-చెన్నై వందే భారత్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం

విజయవాడ సమీపంలో కోచ్ చక్రాల మధ్య చెలరేగిన మంటలు

పొగలు వ్యాపించడంతో ప్రయాణికుల తీవ్ర ఆందోళన

ప్రయాణికులంతా సురక్షితం, ఊపిరి పీల్చుకున్న అధికారులు

మరో రైలులో ప్రయాణికులను చెన్నైకి పంపేందుకు ఏర్పాట్లు

నర్సాపూర్ నుంచి చెన్నై వెళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. విజయవాడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.బుధవారం సాయంత్రం వందే భారత్ రైలు విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్‌కు చేరుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రైలులోని సీ-4 కోచ్ చక్రాల ఇరుసు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు.అప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే రైలును విజయవాడ స్టేషన్‌లో నిలిపివేశారు. అగ్నిమాపక పరికరాల సహాయంతో మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ముందుజాగ్రత్త చర్యగా, ప్రమాదానికి గురైన రైలును స్టేషన్‌లోనే నిలిపి ఉంచి సాంకేతిక తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులను వారి గమ్యస్థానమైన చెన్నైకి చేర్చేందుకు ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.



బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి.. సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

మొదటిపేజీ తరువాయి

హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.

ఇది ఎల్ నినో కాదు..

మొదటిపేజీ తరువాయి

బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు."కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు తప్పవని తాము ముందే హెచ్చరించామని, ఇప్పుడు అదే నిజమవుతోందని" కేటీఆర్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది" అంటూ ఆయన ప్రభుత్వానికి చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా నడిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు. అనేక సబ్‌స్టేషన్ల పరిధిలో రోజుకు 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని పత్రికల్లో వస్తున్న కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

జర్నలిస్టుల రక్తదాన శిబిరం గ్రేట్..!

సంగారెడ్డి, సెప్టెంబర్ 23, వార్త దీపిక న్యూస్ :

వెల్ డన్ యాదగిరి, గుడ్ జాబ్ అని శాలువతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఘనంగా సన్మానించారు. అనంతరం రక్తదాన శిబిరానికి సంబంధించిన ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదిన పురస్కరించుకొని మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందేనని, అనంతరం బుధవారం నాడు జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను కలిసి నోట పుస్తకాలను అందించారు. రక్తదాన శిబిరం ద్వారా సమాజానికి సేవచేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరు సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ యూనియన్ మొదటి నుండి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుదని, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులను సాధించడానికి అనేక పోరాటాలు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి విజయలక్ష్మి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్, చిన్నా మధ్యతరగతి పత్రికల సంఘం ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, ఆంధ్రజ్యోతి శ్రీకాంత్, టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్షాన్, విజయ రాజు, మహేష్ ,శ్రీకాంత్, సాక్ష్యం శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





తాండూర్ ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు

తాండూర్, సెప్టెంబర్ 23, వార్త దీపిక న్యూస్ :

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో తాండూర్ ఆర్టీసీ డిపో ఎన్నికల సందడి మొదలైంది 8 సంవత్సరాల తర్వాత యూనియన్ ఎన్నికలు జరగడంతో కార్మిక సంఘాలు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా సంఘాల నాయకులు ఉద్యోగులను కలుస్తూ మద్దతు కూడబెట్టినందుకు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆర్టిసి గుర్తింపు సంఘం ఎన్నికలకు అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహిస్తున్నారు. 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించి అక్టోబర్ 17న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తున్నారు. దీంతో తాండూర్ డిపోలో ఎన్నికల వాతావరణ నెలకొంది తాండూర్ డిపో పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు,హక్కులు, ఉద్యోగ బాధ్యత, పని పరిస్థితులు,తదితర అంశాలను ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో రానున్న రోజుల్లో వివిధ కార్మిక సంఘాల ప్రచారం మరింత ఉపందుకునే అవకాశం కనిపిస్తుంది ఎనిమిదేళ్ల విధానం తర్వాత జరగనున్న ఎన్నికల కావడంతో తాండూర్ డిపో ఉద్యోగులనూ ఆసక్తి నెలకొన్నది.



విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

వార్త దీపిక న్యూస్ :

గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సూర్య తేజ యూత్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పులిహోర ప్రసాదాలతో లింగరూపాన్ని అందంగా అలంకరించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ గణనాథుడిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఈ ప్రత్యేక పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులు ఇచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో పూజా కార్యక్రమాల ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



13 ఏళ్ల నిరీక్షణకు తెర..!

జగ్గారెడ్డి కృషి తో భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం 13 ఏళ్లలో తరువాత జిఓ విడుదల

సర్వే నం.418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి పట్టాలు

ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన నిర్మల జగ్గారెడ్డి





సంగారెడ్డి, సెప్టెంబర్ 23, వార్త దీపిక న్యూస్ :

పేదల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు.13 సంవత్సరాల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు. 2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ తొగర్‌పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. అయితే ప్రభుత్వం మారిన అనంతరం గతంలో జరిగిన కేటాయింపులు అమలులోకి రాకపోవడంతో లబ్ధిదారులు స్థలాల కోసం



సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింద

మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి:

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ

తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. 13 ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన భూములు కోల్పోయిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పొందినప్పటికీ, తదనంతర పరిణామాలతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందకపోవడంతో సమస్య కొనసాగుతూ వచ్చింది. దీంతో తమకు కేటాయించిన స్థలాలను చూపించి, సొంతింటి కలను సాకారం చేయాలని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు.

మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత సంవత్సరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి, లబ్ధిదారులకు పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ తెచ్చిన నేపథ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాల కేటాయింపు పై నిషేధం విధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో సైతం ఇళ్ల స్థలాల పై అదే నిషేధం కొనసాగుతూ వస్తోంది. జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు గత 13 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రం లో ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం తొలి జీవో విడుదలైంది. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలా కేటాయింపు పై 13 ఏళ్లుగా నిషేధం ఉన్నా జగ్గారెడ్డి కృషి తో తొగర్ పల్లి లో ఇళ్ల స్థలాల కు పట్టాలు మంజూరీ చేయడం సాధ్యం అయిందని నిర్మలా జగ్గారెడ్డి, అధికారులు గుర్తు చేశారు. తొగర్ పల్లి గ్రామానికి చెందిన 72 మంది, అలియాబాద్ గ్రామానికి చెందిన 21 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహా రెడ్డి, కొండాపూర్, అలియాబాద్ గ్రామ సర్పంచులు, తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి--జహీరాబాద్ నియోజకవర్గాల అభివృద్ధి అంశాలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

సంగారెడ్డి,సెప్టెంబర్ 23, వార్తా దీపిక న్యూస్ :

సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారిని ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ గారు, మాణిక్ రావు గారు కలిసి పలు అంశాలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన అంశాలు :

చేర్యాల గ్రామంలో కుల సంఘాలకు సంబంధించిన స్థలాలను ఆయా కుల సంఘాలకే కేటాయించాలని కోరారు. జ పేరుతో ఆ స్థలాలను ఇతర అవసరాలకు తీసుకునే ప్రయత్నాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

ాజ కమ్యూనిటీ హాళ్లను అవసరమైన ప్రాంతాల్లో మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అంబేద్కర్ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు, స్థలాలను కేటాయించి మంజూరు చేయాలని కోరారు.సైదాపూర్ తండాలో వాటర్ ట్యాంక్‌కు వెళ్లే మెట్లు పూర్తిగా దెబ్బతిన్నందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాల్లోనూ ఇలాంటి సమస్యలను గుర్తించి, అవసరమైన చోట కొత్త మెట్లు ఏర్పాటు చేయడం లేదా మరమ్మతులు చేపట్టాలని సూచించారు.ా ద్వారా భూసేకరణ జరుగుతున్న గ్రామాల్లో, పారిశ్రామిక అవసరాలతో పాటు గ్రామాల కనీస మౌలిక అవసరాల కోసం కూడా అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు.వర్షాకాలం నేపథ్యంలో రోడ్ల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి, ఆయా పాఠశాలలకు ప్రహరీ గోడలు మంజూరు చేసి విద్యార్థుల భద్రతకు చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ, మురుగు కాలువలు, కల్వర్టులు, అంతర్గత రోడ్ల సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని కోరారు.ప్రజలకు అత్యవసరంగా అవసరమైన తాగునీరు, విద్య, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేలు కోరారు.ఇప్పటికే మంజూరైన కానీ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్షించి, పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యేలు కలెక్టర్‌ను కోరారు.కార్యక్రమంలో మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తదితరులు ఉన్నారు.

టీచర్ డిప్యూటేషన్ రద్దు చేయాలి

విద్యార్థుల తరగతుల బహిష్కరణ.. పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

ఉపాధ్యాయురాలిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

వార్త దీపిక న్యూస్ :

పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఉపాధ్యాయ ఆందోళన చేపట్టారు.పాఠశాలలో ప్రస్తుతం 23 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులు తెలిపారు. అయితే వారిలో జ్యోతిని డిప్యూటేషన్‌పై బెల్లంపల్లికి పంపించడంతో విద్యార్థులకు తరగతుల నిర్వహణలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డిప్యూటేషన్‌పై వెళ్లేందుకు సీనియర్ ఉపాధ్యాయులు శంకర్, రామచందర్ సిద్ధంగా ఉన్నప్పటికీ జ్యోతిని పంపించడం సరికాదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే జ్యోతి డిప్యూటేషన్‌ను రద్దు చేసి, ఆమెను తిరిగి పాఠశాలలో విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇకపై పాఠశాలలో ఎలాంటి డిప్యూటేషన్లు లేకుండా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని తల్లిదండ్రులు కోరారు.ఈ ఆందోళనలో విద్యా కమిటీ చైర్మన్ కురిసింగ భగవంతు రావు, స్థానికులు కురిసింది గణపతి, ధర్మారావు, కడెం వెంకటేష్, చంద్ర, మారుతి, జయనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ విజయవంతం

విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

సంగారెడ్డి, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

పీపల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డెక్సన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ విజేందర్ రెడ్డి, కారిడార్ మేనేజర్ నాగరాజు, పీపల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, ప్రాజెక్ట్ హెడ్ సురేష్ రెడ్డి, సెంటర్ హెడ్ ప్రశాంత్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడుతూ, క్రమశిక్షణతో తమ వృత్తిలో రాణించాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమకు లభించిన శిక్షణను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.





గుడ్‌విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిఆర్ పి అవగాహన ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం

సంగారెడ్డి, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

ప్రాణాపాయ సమయంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలను అందించాలనే ఉద్దేశంతో గుడ్‌విల్ ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం కందిలోని ఐఐటి లో విద్యార్థులకు సిఆర్ పిపై అవగహన కల్పించారు. హఠాత్తుగా గుండె ఆగిపోయిన సమయంలో ప్రతి సెకను ఎంతో కీలకం. వైద్య సహాయం అందేలోపు సమీపంలో ఉన్న వ్యక్తులు సరైన పద్ధతిలో సిఆర్ పి అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. ఈ ఉద్దేశంతో ప్రజలకు సిఆర్ పిపై అవగాహన కల్పించడం, అత్యవసర సమయంలో స్పందించే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం జరుగుతుందని డాక్టర్ ఆనంద్, ప్రొఫెసర్ యూరాలజీ, డాక్టర్ హరినాథ్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గుడ్‌విల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్, సిఆర్ పి యాక్టివిస్ట్ డాక్టర్ వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. డాక్టర్ పవన్ మామిడాల, ఫైనల్ ఇయర్ విద్యార్థి ఆధ్వర్యంలో సిఆర్ పి పై హ్యాండ్స్-ఆన్ శిక్షణ అందించబడుతోంది. సిఆర్ పి నేర్చుకోండి సిద్ధంగా ఉండండి ప్రతి సెకను కీలకమైనప్పుడు ఒక ప్రాణాన్ని కాపాడే వ్యక్తిగా నిలవాలని కోరారు.





ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

తాండూర్, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. బుధవారం బీదర్ రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతృ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి బంధువులకు పండ్లు పాలు ఉచిత అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్నం మహేందర్‌రెడ్డి తిరుగులేని రాజకీయనేతగా ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా అభివృద్ధితో పాటు తాండూర్ ప్రాంత అభివృద్ధిలోను పట్నం మహేందర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు అని వారి పేర్కొన్నారు. సేవలను గుర్తించి జన్మదిన వేడుక సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.





రైతులతో రాజకీయం మానుకోవాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్

కొండాపూర్, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :



పేదలకు ఇళ్ల స్థలాల సర్టిఫికెట్ ల పంపిణీ కార్యక్రమంలో లీడర్లు చేసిన ఆరోపణలో కరెక్ట్ కాదని బిఆర్ఎస్ పార్టీ మండల విఠల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన కుటుంబాల సమస్యలను రాజకీయాలకు వాడుకోవడం మానుకోవాలని, 13 ఏళ్లుగా సమస్య ఉందని చెబుతూ ఇప్పుడు కొత్తగా రాజకీయ రంగు పులమడం సరికాదని మండిపడ్డారు. గతంలో 5 వేల మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చామని చెప్పిన విషయంపై, రెవెన్యూ అధికారుల పరిశీలనలో ఆ సర్టిఫికెట్లలో తప్పులు ఉన్నాయని, 2015లోనే విచారణ జరిపి సర్టిఫికెట్లను రద్దు చేసిన విషయం రికార్డుల్లో ఉందని, మాజీ మంత్రి మంత్రి హరీష్ రావు కృషితో, కలెక్టర్ కార్యాలయంలోనే సదాశివపేట ల్యాండ్ లూజర్స్, అలియాబాద్ తోగార్ పల్లి ప్రాంతాల్లో భూములు కోల్పోయిన అర్హులకు పట్టా సర్టిఫికెట్లు అందించామని పేర్కొన్నారు. ఆ సర్టిఫికెట్లు ఉంటే టిజిఐఐసి పేరుతో భూముల వినియోగం కేటాయింపులకు ఇబ్బంది వస్తుందనే ఉద్దేశంతో వాటిని తీసుకుని, తరువాత ప్రత్యామ్నాయ స్థలాల్లో ఇస్తామని చెప్పిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు.

భారీ వర్షాలు... విద్యార్థుల భద్రతకు సెలవులు...!

నేడు, రేపు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవులు

కలెక్టర్ అంకిత్, కీలక ఆదేశాలు

వార్త దిపీక న్యూస్ :

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ అంకిత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లాలో కొనసాగుతున్న వర్షాలు, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వర్షాల కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్ని మండలాల ఎంఈఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత ఆర్సీఓలను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవంలో తాండూర్ కళాకారులు

తాండూర్, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో పాల్గొనే అవకాశం వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన డాన్స్ మాస్టర్ రమేష్ కు లభించడం పట్ల స్థానికులు వర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తమకళను ప్రదర్శించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తామని కళాకారులు తెలిపారు. ఈ సందర్భంగా తాండూర్ కు చెందిన డాన్స్ మాస్టర్ రమేష్ హనుమంతు మాస్టర్ తో పాటు దివంగత అశోక్ మాస్టర్ కుమారుడు సాయి తేజ మాట్లాడుతూ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఆధ్యాత్మిక మహోత్సవంలో కళా ప్రదర్శన చేసే అవకాశం రావడం తమకు జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. నారాయణపేట మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి సుమారు 65 మంది కళాకారులు బ్రహ్మోత్సవాలు పాల్గొంటున్నట్లు తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళాకారులు లంబాడీ,దింసా, మస్తూరి, గుస్సాది, తదితర సాంప్రదాయ వృత్యాలను ప్రదర్శించారు సాంప్రదాయ కళారూపాలను శ్రీవారి బ్రహ్మోత్సవాల వేదికపై ప్రదర్శించే అవకాశం లభించడం కళాకారులకు ప్రత్యేక గౌరవంగా నిలిచిందని తెలిపారు.





గణపతి నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్

హనుమకొండ, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

వినాయక చవితి పండుగ సందర్భంగా, గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బంధం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్నలు పాల్గొని నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.





ఊరూరా అయోధ్య రామ పాదుకలు

వికారాబాద్, సెప్టెంబర్ 23, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామీజీ అయోధ్యలో శ్రీరామాలయంలో కళ్యాణం నిర్వహించి, అభిషేకించి, యోగి ఆదిత్యనాథ్ చేతులమీదుగా రామపాదకలను అందుకొని, వివిధ గ్రామ ప్రజల కోరిక మేరకు వారి గ్రామాలకు తీసుకువెళ్లడం జరుగుతుంది. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచడ్ గ్రామ హనుమాన్, వినాయక ఉత్సవ సమితి కార్యకర్తల ఆహ్వానం మేరకు కొరివిచెడ్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వందలాది మంది భక్తులు నీటి కలశాలతో డప్పుల సవ్వడులతో శ్రీరామ పాదుకలకు గ్రామంలో ఘనంగా ఆహ్వానం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984